శివశంకర్ సేవలు వెలకట్టలేనివి : ఎంపీ వద్దిరాజు

శివశంకర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న వద్దిరాజు

ఖమ్మం, ఆగస్టు 10 : బీసీలకు రిజర్వేషన్లు సాధించిపెట్టిన మహనీయుడు జస్టిస్ పుంజాల శివశంకర్ అని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. శనివారం హైదరాబాద్‌లో కేంద్ర మాజీమంత్రి జస్టిస్ శివశంకర్ 95వ జయంతి ఉత్సవాలు రవిచంద్ర అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ న్యాయవాదిగా, న్యాయమూర్తిగా, కేంద్రమంత్రిగా, గవర్నర్‌గా శివశంకర్ దేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివని అన్నారు. ఆనాటి ప్రముఖులందరి అభిమానాన్ని చూరగొన్న గొప్ప వ్యక్తి అని కొనియాడారు.

నెలనెలా వెన్నెల ఆధ్వర్యంలో అద్భుతనాటికలు ప్రదర్శన

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

నాటికను తిలకిస్తున్న మంత్రి తుమ్మల

ఖమ్మం, ఆగస్టు 10 : నెలనెలా వెన్నెల 7వ వార్షికోత్సవం సందర్భంగా నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఆహ్వాన నాటిక పోటీలు రెండోరోజు శనివారం సైతం అద్భుతంగా జరిగాయి. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని నిర్వాహకులను అభినందించారు. 'దారుణం' అనే నాటికను మంత్రి ఆసాంతం వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కూడా నాటిక అభిమానినేనని అన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన సినీనటుడు, ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ శ్రీనివాసరెడ్డి నాటిక బృందానికి పారితోషికం అందజేశారు. కళాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ నాగబత్తిని రవి, అన్నాబత్తుల సుబ్రహ్మణ్యకుమార్, మోటమర్రి జగన్మోహన్‌రావు, డాక్టర్ వేల్పుల విజేత, కురువెల్ల ప్రవీణ్, సదానందం పాల్గొన్నారు.

వేపకుంట్లలో వైద్యశిబిరం

రఘునాథపాలెం, ఆగస్టు 10 : మండల పరిధిలోని వేపకుంట్ల గ్రామంలో శనివారం మమత జనరల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. పలు విభాగాల వైద్యులు పాల్గొని బీపీ, షుగర్, ఈసీజీ వంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందించినట్లు క్యాంప్ ఇన్‌చార్జి డాక్టర్ నిశాంత్, ప్రవీణ్ తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మలిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బానోతు తేజస్విత** W/o: వీరన్న, **వయస్సు :** 38సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం:** సంద్య తండ గ్రామము, గైగొళ్లపల్లి కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా, కూసుమంచి సబ్‌రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని కూసుమంచి మండలం, గైగొళ్లపల్లి రెవిన్యూ గ్రామం, సంద్య తండా గ్రామపంచాయితీ నందు గల RCC గృహము నెం. 2-57/1, విస్తీర్ణము : 366.66 చ॥గ॥= 306-57చ॥మీ॥, Assessment No. 453, RCC Roof House Including Toilets : 839.32 Sq. Fts, AC Sheet Roof House 111.89 Sq. fts నందు శానిటరీ ఫిట్టింగ్స్ గల **డాక్యుమెంట్ నెం. 1174/2024,** అట్టి స్థిరాస్తినకు సరిహద్దులు : **తూర్పు :** G.P. Road & Open Place of B.Kishan, **పడమర :** Open Place of B.Redya, **ఉత్తరం :** Open Place of Others, **దక్షిణము :** Open Place of Others.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మలిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **వెచ్చ పావని,** భర్త: వెచ్చబచర్, తండ్రి : కాసం వెంకటేశ్వర్లు, **వయస్సు :** 31సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం:** ఇ.నెం.1-98, సుబ్లేడు గ్రామం, తిరుమలాయపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం జిల్లా, కూసుమంచి సబ్‌రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని కూసుమంచి మండలం, గైగొళ్లపల్లి రెవిన్యూ గ్రామం, సంద్య తండా గ్రామపంచాయితీ నందు గల RCC Roof గృహము భాళీ యుక్తముగా గల గ్రామ పంచాయితీ H.No.1-98, (Assessment No.99) నకు చెందిన భాళీస్థల విస్తీర్ణము : 117-43 చ॥గ॥=98-18 చ॥మీ॥ నిర్మాణ వైశాల్యం : RCC Roof House :408-00 Sq.Fts. **డాక్యుమెంట్ నెం. 2298/2024**మరియు అందుగల సమస్త ఫిక్చర్స్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్ శానిటరీ సహితముగల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు :** కాసం హరయ్య గారి గృహము, **పడమర :** సంకా శ్రీనివాస్ గారి గృహము, **ఉత్తరం :** పాలేపాంగు సంజీవయ్య గారి గృహము, **దక్షిణము :** గ్రామపంచాయితీ రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మలిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **భూక్యా నాగేశ్వరరావు,** తండ్రి : మల్సూర్, **వయస్సు :** 48సం॥లు, **వృత్తి :** వ్యవసాయం, **నివాసం:** ఇ.నెం.5-44, గైగొళ్ళపల్లి లాలోసింగ్‌తండ గ్రామము, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం జిల్లా ఆర్యూరెవ్యుల రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్‌రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం రెవిన్యూ మండలము, సుబ్లేడు గ్రామంచాయితీ పరిధిలోని, సుబ్లేడు రెవిన్యూ గ్రామం, సుబ్లేడు గ్రామకంఠం నందు గల RCC Roof గృహము భాళీ యుక్తముగా గల గ్రామ పంచాయితీ H.No.1-98, (Assessment No.99) నకు చెందిన భాళీస్థల విస్తీర్ణము : 117-43 చ॥గ॥=98-18 చ॥మీ॥ నిర్మాణ వైశాల్యం : RCC Roof House :408-00 Sq.Fts. **డాక్యుమెంట్ నెం. 2298/2024**మరియు అందుగల సమస్త ఫిక్చర్స్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్ శానిటరీ సహితముగల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు :** గ్రామంచాయితీ రోడ్డు, **పడమర :** ఇకరుల భాళీ స్థలము, **ఉత్తరం :** బి.సుమన్ గారి గృహము, **దక్షిణము :** బి. రమేష్ గారి భాళీ స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మలిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **దండు సాయి రూప,** భర్త: దండు రాపిన్, **వయస్సు :** 27సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం:** ఇ.నెం.1-9-35/48/52/15, వెంకటేశ్వరనగర్, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం జిల్లా ఆర్యూరెవ్యుల రిజిస్ట్రారు మరియు ఖమ్మం జాయింట్ సబ్‌రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, ఖమ్మం అర్బన్ రెవిన్యూ మండలము, ఖమ్మం మునిసిపల్ కార్పోరేషన్ పరిధిలోని, ఖమ్మం రెవిన్యూ సర్వే నెంబరు : 66 మిం.లే, భాళీ స్థలము ప్లాటు నెంబర్లు : 9 Part & 12 part, **డాక్యుమెంట్ నెం. 1029/2022,**విస్తీర్ణము : 150-00 చ॥గ॥ = 125-41 చ॥మీ॥ గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు :** 20 - 0 అడుగుల వెడల్పు గల రోడ్డు, **పడమర :** ప్లాటు నెంబర్లు : 10 & 11, **ఉత్తరం :** మనలో నెం.2 పార్టీ వారైన తోకల కృష్ణయ్య గారి వాటాకు రాబడిన B- షెడ్యూలు దాఖలా స్థిరాస్తి ప్లాటు నెంబరు : 9 part & 12 Part, **దక్షిణము :** ప్లాటు నెం.8.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మలిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **భూక్యా నాగేశ్వరరావు,** తండ్రి : మల్సూర్, **వయస్సు :** 48సం॥లు, **వృత్తి :** వ్యవసాయం, **నివాసం:** ఇ.నెం.5-44, గైగొళ్ళపల్లి లాలోసింగ్‌తండ గ్రామము, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం జిల్లా ఆర్యూరెవ్యుల రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్‌రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని ఖమ్మం జిల్లా కూసుమంచి రెవిన్యూ మండలము, గైగొళ్లపల్లి రెవిన్యూ గ్రామం, లాలోసింగ్ తండా గ్రామపంచాయితీ నందు గల RCC Roof & A.C. Sheet Roof గృహము భాళీ యుక్తముగా గల H.No.5-44, (Assessment No.519) నకు చెందిన భాళీస్థల విస్తీర్ణము : 349-74 చ॥గ॥= 292-42 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం. 2155/2024,** నిర్మాణ వైశాల్యం : RCC Roof House :294-00 Sq.Fts. & AC Sheet Roof House (Inc Toilet): 239-44 Sq. Fts మరియు అందుగల సమస్త ఫిక్చర్స్, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్ శానిటరీ సహితముగల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు :** గ్రామంచాయితీ రోడ్డు, **పడమర :** ఇకరుల భాళీ స్థలము, **ఉత్తరం :** బి.సుమన్ గారి గృహము, **దక్షిణము :** బి. రమేష్ గారి భాళీ స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **పాల్వంచ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గైగొండ్ల శివప్రసాద్,** S/o: **మల్లయ్య,** **వయస్సు :** 34 సం॥లు, **వృత్తి :** వ్యాపారం, **నివాసం :** ఇ.నెం. 18-1-55, బొల్లోరుగూడెం, పాల్వంచ పట్టణం, పాల్వంచ మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిష్ట్రారు ఖమ్మం, సబ్ రిజిష్ట్రారు వారి యిరాఖా కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, పాల్వంచ మున్సిపల్ పరిధిలో చేరిన, పాల్వంచ పట్టణ, ప్రశాంతినగర్ కాలనీ యందు (Near H.No. 30-2-10) నేను మీకు విక్రయించిన సర్వే నెం. 585/ఇ మరియు సర్వే నెం. 584/ఈ మింజమలె భాళీ నివేశన స్థలము మొత్తం వైశాల్యం. 528.66 చ॥గ॥ / 442.02 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం. : 5707/2021** సదరు ఆస్తికి హద్దులు : **తూర్పు :** 25'.0'' అడుగుల వెడల్పు గల రోడ్డు, **పడమర :** 25'.0'' అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం :** రామెజి మరియు సూరి గార్ల ప్లాటు, **దక్షిణం :** KTPS వారి ప్రహారి గోడ.

పలివెల గణేష్ బాబు, అడ్వకేట్, కొత్తగూడెం.
సెల్ : 9849246278

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా! మా క్లయింటు అయిన 1) బుడిగం వీరయ్య మరియు 2) తొండల సత్యనారాయణ అనువారలు పెరుమాళ్ళ అనిల్ కుమార్, అను వారి మీద గౌరవ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు O.S. No. 52/2024, అను దావాను సదరు షెడ్యూల్ ఆస్తి మీద వేసివున్నారు మరియు గౌరవ ఖమ్మం కోర్టు వారు సదరు దావా నందు అర్జంట్ నోటీసులు I.A.No. 02/2024 నందు జారీ చేసి యున్నారు. సదరు ఈ క్రింది తెలుపబడిన షెడ్యూల్ ఆస్తిని పెరుమాళ్ళ అనిల్ కుమార్ నా క్లయింట్లకు స్వాధీన అగ్రిమెంటు చేసి యున్నందున, అతను ఇతరులకు అమ్ముటకు మరియు నా క్లయింట్లకు ఎటువంటి విషయం చెప్పకుండా అమ్మే ప్రయత్నం చేయుచున్నారు.
కావున సమస్త ప్రజలకు, పైనాన్సు సంస్థలకు మరియు అన్ని రకముల బ్యాంకులకు తెలియజేయునది ఏమనగా, ఇట్టి విషయాలకు బహిరంగంగా తెలియజేయునది ఏమనగా, ఎవరైనను ఇట్టి ఆస్తిలో ఎటువంటి లావాదేవీలు జరిపినాను దానికి వారే భాద్యులు కాగలరని మరియు పైనాన్సు సంస్థలు కాని, బ్యాంకులు కాని, నా క్లయింట్లను సంప్రదించకుండా ఎటువంటి లావాదేవీలు జరపరాదని తెలియజేయనైనది. ఇట్టి ప్రకటనకు విరుద్ధంగా ఎవరైనా లావాదేవీలు జరిపినా అవి చెల్లనేరవు, అట్టి వాటికి వారే భాద్యులు.

షెడ్యూలు : ఖమ్మం జిల్లా, ఖమ్మం అర్బన్ మండలం, మల్లెమడుగు గ్రామ రెవిన్యూ సర్వే నెం. 93/ఆ, నందలి య.12.00 కుంటలలో పెరుమాళ్ళ అనిల్ కుమార్ విక్రయించిన య.2.00 కుంటల విస్తీర్ణం గల వ్యవసాయ భూమికి హద్దులు : **తూర్పు :** డొంక, **పడమర :** విక్రయించిన వారి భూమి, **ఉత్తరం :** ప్రభుత్వం వారి భూమి, **దక్షిణం :** పెరుమాళ్ళ అనిల్ కుమార్ వారి భూమి.

ఇట్లు
ఊటుకూరు శ్రీనివాసరావు, B.A., LL.B.
అడ్వకేట్,
మామిళ్ళగూడెం, ఖమ్మం.
తేది.10-08-2024

బీఆర్ఎస్ విలీనంపై తప్పుడు ప్రచారం తగదు

- మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య
- సీతారామ ప్రాజెక్టు కేసీఆర్ చలువే
- మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు


సన్మానగ్రహీతలతో మాజీఎమ్మెల్యే సండ్ర, బీఆర్ఎస్ నాయకులు

పెనుబల్లి, ఆగస్టు 10 : బీఆర్ఎస్ శ్రేణులు ఢిల్లీ వెళ్తే విలీనానికే వెళ్లారని కొందరు నాయకులు అవాకులు, చవాకులు పేలుతున్నారని, ఆ మాటలు అర్థరహితమని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ఇటీవల ఎంపీపీ, ఎంపీటీసీలు, జడ్పీటీసీల పదవీవిరమణ పొందడంతో వారికి స్థానిక సప్తపదిలో శనివారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవులు శాశ్వతం కాదు, మనం చేసిన పనులే శాశ్వతమని, పదవులు ఉన్నా లేకున్నా ప్రజల్లో మమేకమై ఉండాలన్నారు. అధికారం లేకపోయినా పార్టీ పరంగా ప్రజలకు అందుబాటులో ఉండి వారి కష్టాల్లో పాలుపంచుకోవాలన్నారు. రోజురోజుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతుందని, భవిష్యత్‌లో కాంగ్రెస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పదవులను తృణాపాయంగా వదిలేశారని, అలాంటి పార్టీ బీఆర్ఎస్ అని, అలాంటిది విలీనం చేయడమేమిటని అన్నారు. అర్థ రహితమైన ఆరోపణలతో మాట్లాడవద్దని హితవు పలికారు.

సీతారామ ప్రాజెక్టు కేసీఆర్ చలువే.. మాజీ జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు

కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15న సీతారామప్రాజెక్టు ప్రారంభిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటుందని, ఆ ప్రాజెక్టు మొత్తం కేసీఆర్ చలువే అన్నారు. ఆయన 95 శాతం పనులు చేపిస్తే 5 శాతం పనులు చేసి నీళ్లను ముద్దాడుతూ, భూమిని ముద్దాడుతూ మేమే చేశామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, భవిష్యత్‌లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రసాద్, మాజీ ఎంపీపీ లక్కినేని అలైఖ్య వినీల్, మాజీ జడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, పాతకారాయిగూడెం సొసైటీ చైర్మన్ చింతనిప్పు సత్యనారాయణ, మాజీ కోఆప్షన్‌సభ్యులు ఎస్.కే.గౌస్, కోటగిరి సుధాకర్‌బాబు, సోమరాజు రామప్ప, వంగా గిరిజాపతి, తాళ్లూరి శేఖర్‌రావు, బెల్లంకొండ చలపతిరావు, తేళ్లూరి నాగేశ్వరరావు, సూరపురెడ్డి కిరణ్‌రెడ్డి, తడికమళ్ల తాతారావు, చెలికాని నీలాద్రిబాబు, కోమటి ప్రసాద్, దొడ్డపునేని రవి, లగడపాటి శ్రీను, గోదా చెన్నారావు, నరుకుళ్ల సత్యనారాయణ, తెల్లగొర్ల జనార్ధన్ పాల్గొన్నారు.

సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

మాట్లాడుతున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్

మామిళ్లగూడెం, ఆగస్టు 10 : రాష్ట్రంలో గ్రానైట్ పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేందుకు కృషి చేస్తానని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, చిన్నతరహా గ్రానైట్ పరిశ్రమల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాయల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. నగరంలోని ఓ హోటల్‌లో ఖమ్మం, వరంగల్, కరీంనగర్, రాష్ట్ర గ్రానైట్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో గ్రానైట్ పరిశ్రమల మైనింగ్ ప్రాసెసింగ్ అండ్ సేల్స్ సమస్యలపై శనివారం సుధీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రానైట్ పరిశ్రమలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. గ్రానైట్ పరిశ్రమల సమస్యల పరిష్కరానికి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిల దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కాగా.. సమస్యలను అధికారులతో చర్చించడంతోపాటు రాష్ట్ర స్థాయిలో హైదరాబాద్‌లో సదస్సు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కార్యక్రమంలో జిల్లా గ్రానైట్ పరిశ్రమల అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు చక్రధర్‌రెడ్డి, కార్యదర్శి శరాబంధు, రాష్ట్ర కోశాధికారి పాటిబండ్ల యుగేందర్, పారా నాగేశ్వరరావు, నరేంద్ర, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సంక్షిప్తం

'నా భర్త.. నాకు కావాలి'
– కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న భార్య

ఖమ్మం సిటీ, ఆగస్టు 10 : అదనపు కట్నం ఇస్తేనే ఏలుకుంటానని అర్నెళ్లకే మొఖం చాటేసిన భర్త కోసం ఓ భార్య రోదిస్తోంది. పోలీసులను ఆశ్రయించి ఆదుకోవాలని ప్రాధేయపడింది. మీడియా ఎదుటకు వచ్చి 'నా భర్త.. నాకు కావాలి' అంటూ కన్నీరు మున్నీరుగా విలపించింది. శనివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా మానుకొండూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన పూదరి నాగేశ్వరరావు తన కూతురును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం జడలచింత గ్రామానికి చెందిన కళ్లెం నర్సింహారావు కుమారుడు సునీల్‌కు ఇచ్చి గత 2023 డిసెంబర్ 8వ తేదీన పెండ్లి జరిపించాడు. ఆర్నెళ్లపాటు కాపురం చేసిన సునీల్ తన భార్యను అదనపు కట్నం కోసం వేధించసాగాడు. పోలీసులకు ఫిర్యాదు చేయగా కౌన్సిలింగ్ పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప న్యాయం చేయడం లేదని బాధిత మహిళ వాపోయింది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తన కాపురాన్ని నిలబెట్టాలని విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశంలో బాధితురాలి కుటుంబ సభ్యులు, బంధువులు పూదరి రమ, గాలి రాము, గాలి రేవతి, కోసూరి వీరబాబు, మరీదు గోపి పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ఎర్రుపాలెం, ఆగస్టు 10: ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.3,49,500 విలువ గల చెక్కులను మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి శనివారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బండారు నర్సింహారావు, అనుమోలు వెంకటకృష్ణారావు, షేక్ జానీబాషా, దేవరకొండ రాజీవ్‌గాంధీ, యన్నం పిచ్చిరెడ్డి, జంగా పుల్లారెడ్డి, శీలం అంకిరెడ్డి, వేమిరెడ్డి వెంకటరెడ్డి, జంగా శేషిరెడ్డి, దేవరకొండ శ్రీనివాసరావు, యన్నం వెంకటేశ్వరరెడ్డి, శీలం పార్వతరెడ్డి, తలపురెడ్డి వెంకటరెడ్డి, యన్నం సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

వయానాడ్ బాధితులకు విరాళం అందజేత

ఎర్రుపాలెం, ఆగస్టు 10: తుఫాన్ ప్రభావంతో కేరళ రాష్ట్రంలో దెబ్బతిన్న వయానాడ్ బాధితుల సహాయార్థం దాతల నుంచి సేకరించిన రూ.45వేల విరాళాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావుకు సీపీఎం మండల కమిటీ శనివారం అందజేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడు దివ్వెల వీరాంజనేయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జమలాపురం ఆలయంలో ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం, ఆగస్టు 10: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి అర్చకులు పూజలు చేశారు. అనంతరం స్వామికి పంచామృతాలతో సర్వాంగాభిషేకం చేసి పట్టువస్త్రాలు ధరింపచేసి ప్రత్యేక అలంకరణలతో భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు పాలపొంగళ్లు తయారు చే